# అధిక లోడుతో ఇసుక రవాణా వాహనాలపై కఠిన చర్యలు తప్పవు : కలెక్టర్ పి. ప్రశాంతి




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి నగరంలో వివిధ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న సమయంలో లాలా చెరువు వైపు వెళ్తున్న రహదారిలో టార్పాలిన్ లేకుండా, అధిక లోడుతో నిలిపి ఉన్న ఏపీ 13 యూ హెచ్ 9369 వాహనం తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఇసుక అధిక లోడుతో లారీ నడపవద్దని పలుమార్లు సూచించాం. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవు. ఇసుక రవాణా విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలి. వాహనంపై టార్పాలిన్ కప్పడం తప్పనిసరి. అధికారులు ఎంత అవగాహన కల్పించినా కొందరు ఉల్లంఘనలకు పాల్పడటం విచారకరం అని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు.ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, జిల్లా రవాణా అధికారి సురేష్‌కు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఏపీ 13 యూ హెచ్ 9369 వాహనం పై చర్యలు ప్రారంభించామని, అలాగే ఇసుక అధిక లోడుతో రవాణా చేసిన రెండు లారీలను బుక్ చేసి రూ. 1,29,000 ల అపరాధ రుసుము వేసినట్లు జిల్లా రవాణా అధికారి తెలిపారు. ఇకపై ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే తప్పనిసరిగా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రభుత్వం మార్గదర్శకాలు అమలు చేయడంలో అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు. ప్రజలు కూడా బాధ్యత వహించాలని కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరించారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 06 - సెప్టెంబర్ - 2025



## అత్యంత వైభవంగా

# జగన్మోహిని కేశవ స్వామి శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రం ఐదు బుధవారాలు, ఐదు ప్రదక్షిణలు, స్వామిగా విరాజి ల్లుతున్న.స్వయంభూ క్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాల స్వామి వారి దేవస్థానం నందు. శుక్రవారం శ్రవణా నక్షత్ర మాస కల్యాణం ఆలయ అర్చకులు, నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగింది.ఆలయ కార్యనిర్వహణాధికారి. భాగవతుల వెంకటరమణ మూర్తి, దంపతులు శ్రీ స్వామివారి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పాల్గొని కళ్యాణం ఆచరించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఈఓ, బాగావతుల వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ అక్టోబర్ 03.న తదుపరి మాస కళ్యాణం నిర్వహిస్తామని కావున భక్తులు వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీ యానాం, ఆరోగ్యం, వ్యాపారం మొదలగు కోరికల కొరకు శ్రీ స్వామి వారి మాస కళ్యాణంలో పాల్గొన వచ్చునని భక్తులు. 99113 34733 నంబరునకు సంప్రదించి ఆన్లైన్ ద్వారా రుసుము రూ. 750లు చెల్లించి పూజనందు పాల్గొనవచ్చునని . ప్రసాదం పోస్టు ద్వారా పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్లు. మేడిద శ్రీను, దత్తు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కష్టానికి ప్రతిఫలం 'విజయమే ': ఏఎంసి వైస్ చైర్మన్ కొర్లపాటి

**అంబాజీపేట , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త )**
కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని, కష్టానికి ప్రతిఫలం విజయమేనని అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ) అన్నారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన నలుగురు ఉపాధ్యాయులను అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో స్థానిక స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎస్ఏపిఈ క్యాటగిరి



లో యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, జాలెం శాంతిరాజు, ఎస్జీటీలో పెదపూడి సందీప్,పీఈటీలో ఆలేటి సందీప్ కుమార్ లను వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావుతో పాటు,స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిడి కుంపట్ల ఆదిలక్ష్మి, సూదాబత్తుల రమేష్, రవణం హరి, అరిగెల బుజ్జి, కోటిపల్లి శ్రీను, రవణం విజయ్, బొంతు బాబి, మోటుపల్లి శ్రీను, దాసం వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆనందోత్సాహలతో మీలాద్ ఉన్ నబీ వేడుకలు



**మామిడికుదురు , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
ఇస్లాం మత వ్యవస్థాపకులు మొహమ్మద్ ప్రవక్త 1500 సం.ల జయంతి వేడుకలను మామిడికుదురు మండలం లోని అన్ని గ్రామాల్లో ముస్లింలు శుక్రవారం ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మామిడికుదురు సున్నీ జామియా మసీదులో మీలాద్ జరిగింది. ఈ మీలాద్ లో స్థానిక యువకులతో పాటు పలువురు కవులు(ఖసీదాలు)కవిత్వాలను ఆలపించారు. మత ప్రభోదకులు మొహమ్మద్ సాదిక్ అన్వర్ మొహమ్మద్ ప్రవక్త జీవిత గాధను భక్తులకు వివరించారు. ఈ నిర్మించి 100సం.లు పూర్తి అయ్యిన సందర్భంగా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. మీలాద్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మీలాద్ సందర్భంగా మసీదు ప్రాంగణమంతా రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మసూద్ మొహిద్దీన్,స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ మొహమ్మద్ మొహిద్దీన్ (కిషోర్),రాజ్,రఫీ, చమ్మేజాన్,సయ్యద్ రూహి మీర్ హసన్ మషద్ధి,సర్కిల్ ముస్తఫా హైదర్, ఆబిద్ అలి,ఎం డివై షరీఫ్ అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. మీలాద్ అనంతరం భక్తులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

**అంబాజీపేట , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త )**
డాక్టర్ బి.ఆర్.కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు. మండలంలోని ఇసుకపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న అరదాని లక్ష్మీ వరప్రసాద్, తొండవరం హైస్కూల్ ఉపాధ్యాయుడు కందాల సీహెచ్ఎల్.నరసింహరాజు, కొర్లపాటివారిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చిక్కాల శ్యామలా కుమారిలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అమలాపురం కలెక్టరేట్ గోదావరి భవనంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా వీరు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అవార్డులు అందుకున్న హెచ్ఎం, ఉపాధ్యాయులను పలువురు అభినందనలు తెలిపారు.తొండవరం ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కందాల గణేష్ నరసింహారావు గ్రామీణ స్థాయి విద్యార్థులను సైతం జాతీయస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలలో అనేక అవార్డులు,రివార్డులు పొందడంలో గైడ్ టీచర్ గా




వ్యవహరించినందుకు ఈ అవార్డును బహుకరించడం జరిగింది. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర పాఠ్యాంశాలను ప్రయోగపూర్వకంగా బోధించడంతో పాటు అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొన్నందుకుఈ అవార్డు వరించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి కేశవాచార్యులు తెలిపారు. కొర్లపాటివారిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు పనిచేస్తున్న శ్యామల పాఠశాల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులను సమన్వయ పరిచి విద్యార్థుల సంఖ్యను రెట్టింపు చేయడంలో సఫలీకృతులయ్యారు. స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించి వరద బాధితులకు విరాళాలు సేకరించి సహాయం చేయడంలో శ్యామల కుమారి తోడ్పడ్డారు. దాతల సహకారంతో విద్యార్థులకు వైట్ యూనిఫామ్స్, నోట్బుక్లు అందించడంలో కృషి చేసినందుకు ఈ అవార్డు అందుకున్నారు.

# బాల బాలికలకు దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులు : కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం ( కోనసీమ బ్యూరో ) , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
ఉపాధ్యాయులు జీవిత మార్గదర్శకులు,సమాజ నిర్మాణ శిల్పులని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయిలో గురుపూజోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు బాల బాలికల దిశా నిర్దేశకులు మార్గదర్శకులు న్నారు. తల్లి, తండ్రి, గురు వు నిత్యం పూజ్యనీయు లన్నారు. గురి, లక్ష్యం, దిశ, మార్గం, చూపే వాడే గురువు అని అన్నారు. విద్యార్థు లు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకి సన్మానం నిర్వహించడం ఆనందదా యకంగా ఉందన్నారు. విశిష్ట సేవలతో విద్యారంగాన్ని అలంక రించిన దిగ్గజ ఉపాధ్యా యులకు ఘన సన్మానం చేయడం



అభినం దనీయమన్నారు. 64 మంది సన్మాన గ్రహీత ఉపాధ్యాయులకు ఈ సన్మాన కార్య క్రమంలో శాలువాలు కప్పి, సన్మాన పత్రాలను పంపిణీ చేశారు. డిఆర్ఓ కొత్త మాధవి ఉపాధ్యాయ వృత్తికే సర్వేపల్లి వన్నె తెచ్చార న్నారు. రాధాకృ ష్ణన్ ఉపాధ్యాయ వృత్తినీ పవిత్రమైనదిగా భావించి విద్యాబోధన చేసేవారన్నా రు. అందుకే ఉపాద్యాయ దినోత్సవాన్ని ఆయన పుట్టినరోజున చేసుకోవడం విశేషమన్నారు.సర్వేపల్లికి ఆంధ్రా, బెనారస్, ఢిల్లీ విశ్వ విద్యాలయాలకు వైఎస్ ఛాన్సర్గా గా చేసిన ఘనత సొంతమన్నారు. విద్యార్థు లకు ఆయన బోధన విలక్షణగాఉండే దన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ పి చంద్రమౌళి మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ఉప రాష్ట్ర పతి, రెండో రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధా కృష్ణన్ గొప్ప తత్వవేత్త 1962– 67వరకూ రాష్ట్ర పతిగా పని చేశారన్నారు

భారతీయ తాత్విక చింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశపెట్టిన ఘ నత ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాషా,ఏ.పి. సి. జి. మమ్మీ, జడ్పిటిసి పి.హరి రామ్ గోపాల్, డిసిసిబి సభ్యులు బి. హనుమంతరావు, డిఎస్ఓ జివివిఎస్ సుబ్రహ్మణ్యం, సి ఎం ఓ సుబ్రహ్మణ్యం ఉప విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు అందుబాటులో నిత్యావసర సరుకులు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు సరుకులు అందుబాటులో ఉండేలాగా నిత్యావసర వస్తువులు హెయిర్ ఆయిల్, టూత్ పేస్ట్, సబ్బులు, ఎలక్ట్రానిక్ ఏసీ టీవీ వాషింగ్ మిషన్,రెండు చక్రాల వాహనాలు పెట్రోల్ డీజిల్ విద్యారంగానికి విద్యార్థులకు స్టేషనరీ రైతులకు వ్యవసాయ పనిముట్లు ప్రజలకు అనారోగ్యానికి సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ పై భారీగా తగ్గింపు ,వైద్యరంగంలో 33 ప్రాణరక్షక మందులు పన్నునుంచి మినహాయింపు.

సామాన్యులకు కిరాణా, 175 వస్తువులపై జీఎస్టీస్ శ్లాబులను తగ్గిస్తూ కేంద్రం కీలక నిర్ణయం. సామాన్య జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మధ్యతరగతి వారికి లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ అధ్యక్షతన వస్తు సేవల పన్ను కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రతిపాదించారు

కొత్త పన్ను రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయి. ఇది ప్రజలకు దసరా,దీపావళి కానుకగా నిర్ణయించి శుభవార్త చెప్పిన ప్రదానమంత్రి నరేంద్రమోదీ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 7న అప్పనపల్లి ఆలయం మూసివేత

**మామిడికుదురు , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఈనెల 7వ.తేదీన అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారి ఆలయం మూసి వేస్తామని ఈఓ వి.సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. 7వ.తేదీ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలయం మూసి వేస్తామన్నారు.సోమవారం సంప్రోక్షణ ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 10 గంటల నుంచి స్వామి ఆలయంలో దర్శనాలు యధావిధిగా జరుగుతాయన్నారు. భక్తులు గమనించి సహకరించాలని ఈఓ కోరారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో వివిధ జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసారు. శుక్రవారం రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను రాజోలు సిఐ టి.వి నరేష్ కుమార్, అమలాపురం క్రైమ్ సీఐ గజేద్రం కుమార్ వెల్లడించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.వి కృష్ణా రావు ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ ఆధ్వర్యంలో దొంగతనాల పై నిఘా పెట్టి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న రాజోలు మండలం బి.సావరం గ్రామానికి చెందిన కట్టా అర్జున్, ఏలూరు కు చెందిన సోదెం మంగ ప్రసాద్, రాజమండ్రి కి చెందిన షేక్ భాషీ కాకినాడ కు చెందిన షేక్ అజీజ్ లను అరెస్టు చేశారు. వీరి నుండి 64 గ్రాముల బంగారం, రెండు కేజీల వెండి, 2.80 లక్షల నగదు మొత్తం రూ 11 లక్షల 58 వేల 500



విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై రాజోలు పోలీస్ స్టేషన్లో 3, తూర్పుగోదావరి జిల్లాలో 1, ఏలూరు జిల్లాలో 4, తెలంగాణ రాష్ట్రంలో 1 కేసుల నమోదు అయ్యి ఉన్నాయి.వీరిలో కట్టా అర్జున్ పై పదికి పైగా దొంగతనం కేసులు ఉన్నాయి.వీరంతా వివిధ దొంగతనాల కేసుల్లో జైలు కు వెళ్లినపుడు అక్కడ పరిచయం అయ్యి బయటకు వచ్చిన తర్వాత చెడు వ్యసనాలకు బానిసలై మరలా దొంగతనాల బాట పడుతున్నారని అన్నారు. ఈ చోరీ కేసును చాకచక్యంగా చేధించిన రాజోలు సీఐ నరేష్ కుమార్,అమలాపురం క్రైమ్ సీఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ లు రాజేష్ కుమార్, పరదేశి,ఏ.ఎస్ఐ బాల కృష్ణ, హెడ్ కానిస్టేబుల్లు శేఖర్ రాజు, కోళ్ల వెంకట రమణ,కానిస్టేబుళ్లు అర్జున్, ఎం. హరిబాబు, గుబ్బలసాయి కృష్ణ, బి.ప్రసాద్, ఏ. సుధాకర్,ఎల్. శ్రీను, ఆర్.ప్రసాద్, ఎం.రమేష్, కిషోర్, రెడ్డి,ఆర్. శ్రీనులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు



**ఆత్రేయపురం,సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త )**
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ (బీసీ) చైర్మన్ రెడ్డి అనంత కుమారి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వామి వారి చిత్రపటం, ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకట రాజు, అర్చకులు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పద్మావతి

**మామిడికుదురు , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
రాజోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పద్మావతి డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. అమలాపురంలో శుక్రవారం జరిగిన గురుపూజోత్సవం లో భాగంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా డిఈఓ షేక్ సలీం బాషా సమక్షంలో పద్మావతి ఈ అవార్డు



అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

# ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి..అంబాజీపేటలో వేద శాస్త్ర పండిత సత్కార సన్మాన సభ

**అంబాజీపేట , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**
ప్రకృతి ప్రకోపించే విపత్తుల నుండి బయటపడాలని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని వేద పండితులు అన్నారు. అంబాజీపేటలో నిట్టాల వారి 63వ వార్షిక వేద శాస్త్ర పండిత సత్కార సన్మాన సభ శుక్రవారం రాత్రి జరిగింది. శ్రీపాద మాణిక్యావధానులు,ఉపాధ్యాయుల కాశీపతి సోమయాజులుల పర్యవేక్షణలో జరిగిన సన్మాన సత్కార సభకు కోనసీమలో



వివిధ ప్రాంతాల నుండి వేద పండితులు వచ్చారు. స్వస్తి పఠనము, చతుర్వేద పారాయణ సభా ప్రదర్శనం, సన్మాన సత్కారములు నిర్వహించారు. వేద శాస్త్ర పండిత సత్కార సన్మాన సభ నిర్వాహకుడు నిట్టాల విజయసాయి మాట్లాడుతూ మా తాత కీర్తిశేషులు నిట్టాల సూరన్న ప్రారంభించబడిన వేద శాస్త్ర పండిత సత్కార సన్మాన సభ ను మా తండ్రి కీర్తిశేషులు నిట్టాల శ్రీరామచంద్రమూర్తి (రామం) జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు.



# భక్తి పారవశ్యంతో ఉత్సవాల నిర్వహించుకోవాలి : డి.ఎస్.పి మురళీమోహన్

### - గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహణకులతో సమావేశం

**అంబాజీపేట , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**

భక్తి పారవశ్యంతో ఉత్సవాల నిర్వహించుకోవాలని, అయ్యప్ప స్వామి, అమ్మాభవాని, గోవిందల మాల ధారణ సమయంలో పాటించే కఠోర నియమాలు గణపతి నవరాత్రుల మహోత్సవాల్లో ఎందుకు పాటించడం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కొత్తపేట డిఎస్పి సుంకర మురళి మోహన్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను ప్రశ్నించారు. అంబాజీపేట వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండలంలో పి.గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు అధ్యక్షతన నియోజకవర్గ వినాయక విగ్రహ నిమజ్జ ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో శనివారం 230 విగ్రహాలు నిమజ్జన, ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలే పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాత్రి 9 గంటలలోపే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. సంస్కృతి, సంప్రదాయలు,నైతిక విలువలకు కట్టుబడి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. సినీ పాటల ముసుగులో అశ్లీల నృత్యాలు, హిజ్రాలతో డ్యాన్సు నిర్వహించవద్దన్నారు. ప్రాణాలకు హాని కలిగించే ఎక్కువ శబ్దంతో మ్రోగే డీజే లను ప్రదర్శిస్తే సీజ్ చేస్తామన్నారు. నిమజ్జన కార్యక్రమంలో కమిటీ సభ్యులు తప్ప ఇతరులను ఎవ్వరినీ కాలువలు, చెరువులు, నదీ పాయల్లో దిగకుండా నివారించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆస్తులు పోతే సంపాదించుకోవచ్చు అని ఆత్మీయులు పోతే తట్టుకోలేమని డీఎస్పీ మురళీమోహన్ తెలిపారు. ఉత్సవాల సమయాల్లో డీజేలకు తదితర వాటికి పెట్టే దుబారా ఖర్చులను గ్రామాల్లో ఉండే పదిమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తే వారి ఉన్నతకి బాటలు వేసే వారవుతారన్నారు. ఈ సమావేశంలో అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం, నగరం ఎస్సైలు కె.చిరంజీవి. బి.శివకృష్ణ, హరికోటి శాస్త్రి, ఎ.చైతన్యకుమార్,గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండపం లో రిఫరల్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం



**శంఖవరం , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**

మండలం లోని మండపం గ్రామ పంచాయతీలో టీడీపీ నాయకులు పొలం చిన్న ఆధ్వర్యంలో కత్తిపూడి రిఫరల్ 24 గంటల ఎమర్జెన్సీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులు కూడా ఉచితంగా పొందారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, కంటి, చెవి, పిల్లల ఆరోగ్య సమస్యలు తదితర విభాగాల్లో రోగులకు చికిత్స అందించారు. అలాగే తల్లి-బిడ్డ ఆరోగ్యం, పోషకాహారంపై వైద్యులు ప్రత్యేక అవగాహన కల్పించారు. రిఫరల్ హాస్పిటల్ వైద్యులలో డా వజ్రాని, డా. విష్ణు, డా ఫరూక్ లతో పాటు పారామెడికల్ సిబ్బంది పి సత్యనారాయణ, డి సత్తిబాబు సేవలు అందిం చారు. గ్రామం నుండి జర్త వెంకటరమణ, జర్త ముసలయ్య (ఆదివాసి నాయకులు), బత్తిన పోతురాజు మరియు ఇతరులు శిబిరం విజయవంతం కావడానికి సహకరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చిన్న మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో రిఫరల్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ప్రతి కుటుంబం ఈ తరహా శిబిరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు రిఫరల్ హాస్పిటల్ వైద్యులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు.

# ఆదిత్య అసిస్టెంట్ ప్రొఫెసర్ "రవీంద్ర "కి డాక్టరేట్

**గండేపల్లి , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న "రవీంద్ర పిల్లి "అస్సాం లో గల ఎన్ఐటి సిల్చార్ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఐటి సిల్చార్ లో ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న డా. తృప్తి గోయల్ నేతృత్వంలో డా . ఆర్.మురుగన్ సహకారంతో రవీంద్ర పిల్లి సమర్పించిన "లివరేజింగ్ డీప్ లెర్నింగ్ టు ఎస్టాబ్లిష్ ది బ్రెయిన్ ఏజ్ గ్యాప్ యాజ్ ఎ క్రిటికల్ డయాగ్నొస్టిక్ బయోమార్కేర్ ఫర్ న్యూరోలాజికల్ డిజార్డర్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. రవీంద్ర పిల్లి భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ఇ సి ఇ విభాగా ధిపతి. డా . జి.శ్రీదేవి ఖ మహావివిధ విభాగాల విభాగా ధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా." రవీంద్ర పిల్లి" కు అభినందనలు తెలిపారు.

# కాలానుగుణ జ్ఞాన సముపార్జన ఉపాధ్యాయుని కే సాధ్యం : తమ్మయ్య నాయుడు

### - మాధురి లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**శంఖవరం , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**

ఉపాధ్యాయులంతా కాలానుగుణంగా తమ జ్ఞాన సముపార్జన ను మెరుగుపరచుకొనే దిశగా అడుగులు వేయాలని మాధురి విద్యాలయం చైర్మన్ కడారి తమ్మ నాయుడు పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో గల మాధురి విద్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితాలను మల్లచ్చడంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంత గొప్పదో చెప్పడానికి మాటలు చాలవని వారు కేవలం తరగతి గదిలోకి పరిమితం కాదని మనకి జీవిత పాఠాలు నేర్పే మార్గదర్శకులని ఉపదేశించారు ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా అన్ని విషయాలు నేర్చుకోవాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధియే ఉపాధ్యాయుల లక్ష్యంగా పనిచేయాలని అయన పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉన్నత స్థితికి చేరుకోవడానికి తరగతి గదిలో జరిగే బోధనతో పాటుగా, వివిధ పోటీ పరీక్షలకు వారిని సన్నద్ధం చేయగలిగినపుడు వారు వారి లక్ష్యాన్ని త్వరితగతిని చేరుకోగలరని ఆయన తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి చిరుకానుకులను అందజేశారు ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కడారి సీతాదేవి ప్రిన్సిపల్ ఆదినారాయణ ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షోడశ రాత్రి పితృదేవతా పూజా మహోత్సవాలు

**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**



శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షోడశ రాత్రి పితృదేవతా పూజా మహోత్సవాలు అమలాపురం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఎదురుగా 'చతుర్థశ్యాంతిః యమధర్మరాజ దివ్యజ్ఞాన పీఠం' వద్ద ఘనంగా నిర్వహిస్తున్నారు.

**మహాలయం - కర్ణుడి క్షుద్బాధ**

కురుక్షేత్ర సంగ్రామంలో మరణించిన వీరులు పాపపుణ్యాల ఆధారంగా స్వర్గ, నరకాలకు చేరుకున్నారు. వారిలో అత్యంత దానశీలిగా పేరొందిన కర్ణుడు స్వర్గలోకానికి వెళుతుండగా మార్గమధ్యంలో దాహంగాను, ఆకలిగా అనిపించి, సమీపంలో ఉన్న కొలనులో నీటిని దోసిలిలోకి తీసుకుని తాగబోతే, నీరు కాస్తా బంగారు ద్రవంగా మారిపోయింది. తాగడానికి ప్రయత్నించిన ప్రతిసారీ అంతే. విపరీతమైన క్షుద్బాధతో కంటికి ఎదురుగా ఉన్న ఫలవృక్షాన్ని సమీపించి, పండును కోసుకుని తినబోతే, రాయిలా తగిలి నొప్పి కలిగింది. తీరాచూస్తే అదికాస్త బంగారు పండుగా మారిపోయింది. ఏది తిన్నా, ఏది తాగబోయినా మొత్తం బంగారు మయంగా మారిపోయి ఆకలి, దాహం తీరడం లేదు. నిరాశా నిస్పృహలతో ఉన్న కర్ణునికి శ్రావ్యమైన అశరీరవాణి వినిపించింది. కర్ణా ! దానశీలిగా పేరొందిన నీవు, ఒకానొక సందర్భంలో నిరుపేద బ్రాహ్మణుడు ఒకరు నీ వద్దకు వచ్చి, మహారాజా, ఆకలితో కడుపు నకనకలాడిపోతోంది, నాకింత అన్నం పెట్టించండి మహాప్రభో అని అడిగితే, అంగరాజ్యాధిపతినై ఉండి, దానకర్ణుడగా గొప్ప ఖ్యాతిని పొందిన నేను, బీదబ్రాహ్మణుడుకి కేవలం అన్నం



పెట్టి పంపితే ప్రజలు నన్ను ఏమనుకుంటారో అని ఆలోచించి మోయలేని బరువుతో ఉన్న బంగారు నాణేల సంచిని అతని వీపుమీద పెట్టించటంతో, ఆ బరువును మోయలేక చతికిలబడిన ఆ బ్రాహ్మణుడను భటుల చేత బయటకు పంపించిన విషయం జ్ఞాపకం చేసుకో కర్ణా. వజ్రవైఢూర్యాలు, బంగారం, వెండి, ధన రూపంలో దానాలు చేసిన నీవు, కనీసం ఒక్కరికి కూడా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చలేదు. అందువల్లే నీకీ దుస్థితి ఏర్పడింది అని అశరీరవాణి పలికింది. కర్ణునికి తాను చేసిన తప్పిదం జ్ఞాపకం వచ్చింది. ఆ సంఘటన పర్యవసానం ఇంత తీవ్రంగా ఉంటుందని తెలియని కర్ణుడు, తన తండ్రి అయిన సూర్యదేవుని వద్దకు వెళ్లి, ఆయనకు జరిగిన విషయమంతా విన్నవించి, క్షుద్బాధతో ఆకలన్నవారికి అన్నం పెట్టి కడుపు నింపే కనీస బాధ్యతని విస్మరించిన తనకు ప్రాయశ్చిత్తం ఏమిటో తెలుపమని ప్రార్థించాడు. సూర్యభగవానుడు ఇతర దేవతలను సంప్రదించి కర్ణునికి పరిష్కార మార్గాన్ని సూచించారు. కర్ణా, మహాలయ పక్షం మొదలౌతున్న ప్రస్తుత సమయంలో, ప్రాయశ్చిత్తం చేసుకునే మహత్వపూర్వక అవకాశాన్ని సద్వినియోగం చేసుకో. భూలోకానికి సశరీరంతో వెళ్ళు. భూలోకం ప్రవేశించగానే నిన్నెవరూ గుర్తించకుండా నువ్వు మరో రూపం పొందుతావు. అక్కడ భాద్రపద పౌర్ణమి నుండి అమావాస్య వరకు పితరులకు తిలతర్పణ, పిండప్రధాన, శ్రాద్ధకర్మలు నిర్వహించి, ప్రతీరోజూ అందరికీ అన్న ప్రసాదాన్ని స్వయంగా అందించు. ఆ తరువాత తిరిగి స్వర్గానికి చేరుకోవచ్చని తెలిపారు. భూలోకం చేరగానే మరో రూపం పొందిన కర్ణుడు, మహాలయపక్షంలో ప్రతీరోజూ అన్న ప్రసాదంతో అందరి ఆకలి తీర్చేవాడు. అందరికీ ఆహారం అందించే సమయం లో కర్ణుని కడుపు కూడా నిండిపోతుండేది. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి కడుపు నింపాలి కానీ, ఇతరములైనవి దానం చేస్తే ప్రయోజనం లేదని తెలుసుకున్నాడు. అన్నం ద్వారా జీవులు పరిణామ క్రమంలో ఆధ్యాత్మికోన్నతిని, భగవత్సాక్షాత్కారాన్ని ఏవిధంగా పొందుతున్నారో అనుభవ పూర్వకంగా తెలుసుకున్న కర్ణునికి దివ్యనేత్రం వికశించి, అన్నం పరబ్రహ్మ స్వరూపంగా దివ్యదర్శనం కలిగింది. పితరులకు నిర్వహించే తిలతర్పణ, పిండప్రధాన, శ్రాద్ధకర్మల ప్రాధాన్యతను, విశిష్టతను, వైభవాన్ని, మహత్యాన్ని తెలుసుకుని దివ్యత్వాన్ని ప్రసాదించే మార్మికమైన కర్మకాండలను మహాలయ పక్షంలో శ్రద్ధతో ఆచరించి, పితృల, దేవతాగణములైన పితృదేవతల అనుగ్రహం పొంది దివ్యదేహంతో స్వర్గానికి చేరుకున్నాడు. వరాహపురాణంలో ఓ కథ ఉంది. అపార సంపద కలిగిన శ్వేతమహారాజు వశిష్టమహర్షిని తన రాజభవనానికి ఆహ్వానిస్తాడు. రాజు ప్రార్థన మన్నించి రాజు కొలువుకు విచ్చేసిన వశిష్టమహర్షి, శ్వేతమహారాజుకు అన్నదానం చేయమని సలహా ఇస్తారు.

ఎప్పుడూ యజ్ఞయా గాలు నిర్వహించి, ప్రజలకు వజ్రవైఢూర్యాలను, అపారమైన సంపదలను దానం చేసే తాను అత్యల్పమైన అన్నదానం చేయటమేమిటని, సలహా ఇచ్చిన వశిష్టమహర్షి మీద విసుక్కుంటాడు కానీ, జీవితంలో ఒక్కసారి కూడా అన్నదానం చేయడు శ్వేతమహారాజు. అన్నం మెతుకులు పడతాయని, ఎంగిలి చేత్తో కాకిని కూడా విదిలించడు. మరణించిన తరువాత స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది. అన్నపానీయాలు మాత్రం దొరకవు. ఆకలితో అలమటించి, తన శరీరాన్ని తానే భుజిస్తూ బతుకుతాడు. భూలోకంలో శ్వేతమహారాజు వారసులు మహాలయ పక్షంలో తిలతర్పణ, పిండప్రధాన, శ్రాద్ధకర్మల నిర్వహించి, అన్నదానం చేసిన తరువాత శ్వేతమహారాజుకి స్వర్గంలో అన్నపానీయాలు లభిస్తాయి.

## ఆరోగ్యశ్రీ పథకానికి కూటమి ప్రభుత్వం తూట్లు : జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**

పేద ప్రజలకి అందుతున్న ఆరోగ్యశ్రీ వైద్యాన్ని భీమా(ఇన్సూరెన్స్) కంపెనీలకు అప్పగించి కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి తూట్లు పొడుస్తుందని , భీమా కంపెనీ చేతుల్లోకి ఆరోగ్యశ్రీ చేరడం వల్ల ప్రజల ఆరోగ్యానికి రక్షణ లేకుండా చేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడక స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వ ఆధీనం నుండి ప్రైవేటు భీమా సంస్థలకు అందజేయడం ద్వారా కోట్ల రూపాయలు కొల్లగొట్టడం కోసం కూటమి ప్రభుత్వం కుట్ర చేయడం బాధాకరమన్నారు. ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలకు సంజీవని గా మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన ఆరోగ్య శ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం పర్సంటేజ్ లకు ఆశపడి నిర్వీర్యం చేయబోతున్నారని నాగమణి విమర్శించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**గండేపల్లి ,సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త )**

గండేపల్లి మండలం మల్లేపల్లి సరస్వతి ప్రైమరీ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు రాంబాబు, నాగమణి లను ఘనంగా సన్మానించి సత్కరించి కేక్ కట్ చేయించారు.

# వాడపల్లి 'వెంకన్న'కు భక్తులు అష్టోత్తర పూజలు

**- స్వామివారి ఒక్కరోజు ఆదాయం,రూ7.53 లక్షలు**
**- వాడపల్లి క్షేత్రానికి శనివారం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు**
**- డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు**



**ఆత్రేయపురం , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**

ఏడువారాల వెంకన్న గా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఏడువారాల నోము పూర్తి అయిన భక్తులు శుక్రవారం అష్టోత్తరపూజలు, నిత్య కల్యాణంలలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.స్వామివారికి వివిధ సేవలద్వారా రూ, 7,53.324/-లక్షలు ఆదాయం సమకూరినట్లు అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా బ్యాటరీ కార్లలో పార్కింగ్ నుండి గుడి వరకు వెళ్లే సదుపాయం,త్రాగునీరు, ఉచిత పులిహోర, అన్నప్రసాదం తదితర సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు.అన్నదానం వద్ద అదనంగా నూతన లడ్డు కౌంటర్ల ఏర్పాటు, కోనేరు వద్ద 50రూ నూతన క్యూ లైన్లు, రథశాల పనులను,శుక్రవారం దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అధికారులతో కలసి పరిశీలించారు.





# న్యాయం జరిగేంతవరకు తగ్గేదే..లే : టిడిపి నేతలపై మండిపడ్డ ముదునూరి

**ప్రత్తిపాడు , సెప్టెంబర్ 05 , ( ప్రభాతవార్త ) :**



తమ తండ్రి ముదునూరి రామరాజుకు న్యాయం జరిగేంత వరకు తగ్గేదే..లేదని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణం రాజు చెప్పారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో ముదు నూరి నివాసంనందు శుక్రవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో మురళి కృష్ణం రాజు మాట్లాడారు. 86 ఏళ్ల వయసు పైబడి అనారోగ్య పరిస్థితులతో కదలలేని స్థితిలో ఉన్న తన తండ్రిపై మహిళా పోలీస్ ను అడ్డం పెట్టుకొని అక్రమ కేసు బనాయించారన్నారు. సంబంధం లేనీ వ్యక్తులను తన తండ్రి అక్రమ కేసు వ్యవహారంలోకి తీసుకొచ్చి వాళ్లతో నాపై అవాకులు, చవాకులు పేలించడం సరికాదని, వాటిని తిప్పుకొట్టగల సమర్థత నాకు ఉందని హెచ్చరించారు.. నియోజకవర్గంలో మీరు చేస్తున్న అవినీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని, సామాన్య ప్రజలు సైతం మీ చర్యలను తప్పుపడు తున్నారని, పేర్కొన్నారు. తన తండ్రిపై అక్రమ కేసు బనాయించిన పరిస్థితుల్లో ఆవేదనకు గురై మేముంటే, తమ కుటుంబంపై అధికార కూటమి నాయకులు ఎదురు దాడికి దిగి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను సొసైటీలో గాని, నియోజకవర్గంలో గానీ ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని దీనిపై శనివారం ఉదయం 10 గంటలకు రాచపల్లి అరుణాచలేశ్వర ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మురళి రాజు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివ కుమారి, పత్తిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, రాష్ట్ర వైసిపి మహిళా ఉపాధ్యక్షురాలు జమ్మలమడుగు నాగమణి, జిల్లా నాయకురాలు మాకినీడి శేషు కుమారి ముదునూరికి సంఘీభావం తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps